నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

సోమవారం 16 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 16, 2023
MAHABUBABAD
పేజీలు PAGES : 12

తెలంగాణ సాయుధ పోరాటం.. నిజాం పాలనపై వ్యతిరేక ఉద్యమాలు.. సమరశీల విప్లవాలు.. ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో కీలక భూమిక పోషించిన పోరుగడ్డ జనగామ నుంచే ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం పూరించబోతున్నది. అసెంబ్లీ ఎన్నికల తొలి ప్రచారం ఇక్కడినుంచే మొదలుపెట్టనున్నది. సోమవారం లక్ష మందితో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే అద్భుత ఘట్టానికి సిద్దిపేట రోడ్డులోని వైద్య కళాశాల మైదానం వేదిక కానున్నది. ఈమేరకు హెలీప్యాడ్, సభావేదిక, పార్కింగ్ సహా అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా భారీ హోర్డింగ్‌లు, కటౌట్లతో జిల్లాకేంద్రం గులాబీమయమైంది.

*- జనగామ, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)*



# జనగామ నుంచి సమరభేరి

## నేడు ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రాక



సభా ప్రాంగణంలో తనిఖీ చేస్తున్న పోలీసులు

- ఇక్కడి నుంచే ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం షురూ
- లక్ష మందితో ముఖ్యమంత్రి మీటింగ్
- గులాబీమయమైన జిల్లాకేంద్రం
- 50వేల మంది కూర్చునేలా కుర్చీలు
- అన్ని వైపులా పార్కింగ్ వసతి
- చకచకా పూర్తయిన ఏర్పాట్లు



జనగామలో ముస్తాబైన ప్రజా ఆశీర్వాద సభా వేదిక

IV





హైదరాబాద్‌లో ఆదివారం సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీ ఫారాలు అందుకుంటున్న ఇల్లందు ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్, ములుగు జడ్పీ చైర్‌పర్సన్, నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి

# మేనిఫెస్టో సంబురం

- అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా బీఆర్ఎస్ ప్రణాళిక
- పేదలు, మహిళలకు పెద్దపీటపై సర్వత్రా హర్షం
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గులాబీ శ్రేణుల సంబురాలు
- పటాకులు కాల్చి, స్వీట్లు పంచిన నాయకులు, కార్యకర్తలు

- మధ్య పేజీలో

బీఆర్ఎస్ మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. అన్ని వర్గాల సంక్షేమానికి తోడ్పాటు నందించేలా ఉందని సకల జనులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా పేదలు, మహిళలకు పెద్ద పీట వేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను నిండు మనసుతో స్వాగతిస్తున్నారు. మేనిఫెస్టోపై ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచారు. డప్పు చప్పుళ్లతో ర్యాలీలు తీస్తూ గులాబీ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు.

**- మహబూబాబాద్, అక్టోబర్15 (నమస్తే తెలంగాణ)**



జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో బీఆర్ఎస్ మేనిఫెస్టోపై సంబురాల్లో పార్టీ శ్రేణులు



## మా పాలిట దేవుడు.. సీఎం కేసీఆర్

దివ్యాంగుల పింఛన్‌ను రూ.4,016 నుంచి రూ.6వేలకు పెంచడం చాలా సంతోషం. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో దివ్యాంగులకు పింఛన్ రూ.6వేల పెంచుతామని చేర్చడం అద్భుతం. కాళ్లు, చేతులు, నోరు లేని దివ్యాంగుల బాధను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ పింఛన్ పెంచుతున్నారు. కేసీఆర్ సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం. అయినవాళ్లే ఆదుకోని ఈరోజుల్లో మాకు వచ్చే మార్చి నుంచి పింఛన్ పెంచుతామని చెప్పిన కేసీఆర్ మా పాలిట దేవుడితో సమానం.

**– గోశాల సుజాత, మహబూబాబాద్**